జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
సోమవారం,16, సెప్టెంబర్ 2024 2 పేజీలు

కమ్మర్పల్లి రామ్ సేన యూత్ ఆధ్వర్యంలో
## ఘనంగా అన్న ప్రసాదం



2లో..

ముప్కాల్‌లో వివాదాస్పదమైన
# శివాజీ విగ్రహ ఏర్పాటు పనులు

అభ్యంతరం తెలిపిన ఓ వర్గం నిరసన తెలిపిన మరో వర్గం ఇరువర్గాలను శాంతింపజేసిన పోలీసులు

ఆర్మూర్ సెప్టెంబర్15( ప్రజాజ్యోతి ): ముప్కాల్ మండల కేంద్రంలోని మార్కెట్ ప్రాంతంలో శివాజీ విగ్రహ ఏర్పాటు పనులు వివాదాస్పదమయ్యాయి, గ్రామ కమిటీ ఆధ్వర్యంలోగత మూడు రోజుల క్రితం భూమి పూజ చేశారు. పాత జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న మార్కెట్ యార్డ్ స్థలం వద్ద శివాజీ విగ్రహం ఏర్పాటుపై ఆదివారం రోజు ఉదయం ఓవర్గం అభ్యంతరం తెలిసింది, దీంతో కొద్దిసేపు ఉద్రిక్తపరిస్థితులు నెలకున్నాయి,సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బందోబస్తు ఏర్పాటు చేశారు, గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామస్తులు, శివాజీ యూత్ సభ్యులుఅభ్యంతరం తెలిపిన వర్గం తీరుపైనిరసన తెలిపారు,ఏసిపి బస్వ రెడ్డి సిఐ శ్రీధర్ రెడ్డి ప్రత్యేక డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్ చొరవ తీసుకొని ఇరు వర్గాల వారితో మాట్లాడి శాంతింప చేశారు, ఆయా పార్టీల నాయకులు, శివాజీ యూత్ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ పెద్దలు, మహిళలు తదితరులు భారీ సంఖ్యలో తరలివచ్చారు,



తెలంగాణ సాయుధ పోరాట
# వారసత్వం కమ్యూనిస్టులదే



బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 15 : బోధన్ పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కాలాశాలలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ సాయుధ పోరాటం సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశలో నుండి కమ్యూనిస్టు ఉద్యమాల వైపు ఆకర్షితులయ్యారని అన్నారు. ఆయన తన జీవితాంతం భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి తీవ్రంగా కృషి చేశారని అన్నారు. పుట్టింది బ్రాహ్మణ కుటుంబమైన ఉన్నత వర్గానికి చెందినప్పటికీ నిరంతరం ఈ దేశంలోని ప్రజల కోసం కార్మిక వర్గం కోసం సమ సమాజం కోసం ఆలోచించేవారు అన్నారు. దానికోసం తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు.

2లో..

